తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
22 జూలై 2026
పేజీలు : 8
Follow :

# సర్ ముసుగులో ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్ర

## బి ఎల్ ఏ లు పకడ్బందీగా పర్యవేక్షించాలి :ఎమ్మెల్యే, మందుల సామేలు

**తుంగతుర్తి జులై 21 (జనంసాక్షి)**
సర్ ముసుగులో బిజెపి ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బిఎల్వోలు అప్రమత్తంగా ఉండి సర్ ప్రక్రియలో పాల్గొనాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూతు లెవల్ ఏజెంట్లకు సర్ కార్యక్రమంపై నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య తో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా లేని వారి ఓట్లను లక్షల్లో తొలగించిందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. 2002 లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇప్పటికే బెంగాల్ కర్ణాటక మహారాష్ట్రలలో ఓట్ల చోరీకి పాల్పడిందని ఆరోపించారు, బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు బీఎల్వోల వద్ద ఉన్న ఓట రు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగా హన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లి వెళ్లి నివసిస్తున్న వారి



వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలన్నారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధి కారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు, మైక్ ప్రకటనల ద్వారా ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.
బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతి పక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరిగాయని, తెలంగాణలో కూడా ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రజలు ఎట్టి పరిస్థితిల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు 9 మండలాల అధ్యక్షులు క్షేత్రస్థాయిలో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు అనంతరం మండల కేంద్రంలో ప్రజల్లో జాతీయ పతాకం పట్ల గౌరవభావాన్ని పెంపొందించేందుకు భారీ జాతీయ జెండా ఏర్పాటుకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, బిఎల్ఎ ల నియోజకవర్గ కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి,9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, మాచర్ల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల చిరకాల కల సాకారం

## నీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, జూలై 21( జనం సాక్షి )**
భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వలిగొండ మండలంలోనిసంగెం-ధర్మారెడ్డిపల్లి కాలువలో ప్రభుత్వ విప్ ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి సాగునీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు రూ. 125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల్లోనే సగానికి పైగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని అందించే స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం వేగం తీసుకొచ్చి రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసి, రైతులకు శాశ్వతంగా సాగునీటినిఅందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ పూర్తయిన అనంతరం వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందనిపేర్కొన్నారు. ప్రభుత్వ విప్ & నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

# రైతుల చిరకాల కల సాకారం

## నీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, జూలై 21( జనం సాక్షి ):** భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వలిగొండ మండలంలోని సంగెం-ధర్మారెడ్డిపల్లి కాలువలో ప్రభుత్వ విప్ ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి సాగునీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దాదాపు రూ. 125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల్లోనే సగానికి పైగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని అందించే స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం వేగం తీసుకొచ్చి రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసి, రైతులకు శాశ్వతంగా సాగునీటినిఅందుబాటులోకి తీసుకు వస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ పూర్తయిన అనంతరం వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందనిపేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఢ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువలో నీటి విడుదలతో ఈ ప్రాంత రైతుల చిరకాల నిరీక్షణకు తెరపడిందని, కాలువ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, ఇరిగేషన్ ఈఈ, డి ఈ, తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో చెరువు భూముల సర్వేపై ఉద్రిక్తత

❑దశాబ్దాలుగా గంగమ్మ గుడి పరిసరాలలో నివాస గృహాలు, విద్యుత్ బిల్లులు, ఇంటి పన్ను, నల్లా బిల్లులు చెల్లిస్తున్నాం

❑సర్వే పై భగ్గుమన్న బాధితులు తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయింపు

**హుజూర్‌నగర్, జూలై 21(జనంసాక్షి):**
హుజూర్‌నగర్ పట్టణంలోని చెరువు భూముల సర్వే వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. కోర్టు ఆదేశాల మేరకు చెరువు భూములను గుర్తిస్తూ అధికారులు సర్వే నిర్వహించడంతో, నోటీసులు అందుకున్న బాధిత మహిళలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. పట్టణంలోని సర్వే నంబర్ 240 పరిధిలో ఉన్న సుమారు 72 ఎకరాల 31 గుంటల చెరువు భూమిని అధికారులు గుర్తించారు. ఇందులో ఊర చెరువు పరిధిలో నివసిస్తున్న 115 కుటుంబాలకు సర్వే నోటీసులు జారీ చేశారు. తమ నివాసాలు చెరువు భూమిలో ఉన్నట్లు నోటీసులు రావడంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న తమను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. సర్వే పేరుతో తమ ఇళ్లను తొలగించే చర్యలు చేపట్టవద్దని



అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ బండ కవిత మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల ప్రకారమే సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సరిహద్దులను గుర్తించి, నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తదుపరి చర్యలు కూడా కోర్టు ఆదేశాల మేరకే ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు భూముల పరిరక్షణ, నివాసితుల భవిష్యత్తు అంశాలు ప్రస్తుతం హుజూర్‌నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. అధికారులు ఒకవైపు కోర్టు ఆదేశాలను అమలు చేస్తుండగా, మరోవైపు తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాల మహిళలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిన్న జీతం..పెద్ద మనసు

## అంగన్వాడీ ఆయమ్మ ఔదార్యం

**సొంత ఖర్చుతో చిన్నారులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ - ప్రేమలత సేవాభావానికి ప్రశంసలు**




భువనగిరి, జూలై 21 (జనంసాక్షి)
చిన్న ఉద్యోగమే అయినా పెద్ద మనసుతో పసిపిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తూ ఓ అంగన్వాడీ ఆయమ్మ ఆదర్శంగా నిలుస్తోంది. మహాకవి గురజాడ అప్పారావు చెప్పిన సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవోయి అనే సూక్తిని ఆచరణలో చూపిస్తూ చిన్నారులకు తన సొంత ఖర్చుతో స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని అందజేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మదిర కుమ్మరి గూడెం అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న దంతూరి ప్రేమలత చిన్నారులకు స్కూల్ బ్యాగులను బహుమతిగా అందించి చదువుపై ఆసక్తి పెంపొందిస్తున్నారు. అంతేకాకుండా పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులు, బొమ్మలు పంపిణీ చేస్తూ చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహిస్తున్నారు. సేవాభావంతో పనిచేస్తున్న ప్రేమలతను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పలువురు మేధావులు, విద్యావేత్తలు సూచించారు. ప్రేమలత చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆమెను అభినందించారు.

## ప్రతిష్ఠాత్మక ఐకెమ్ఈ ఫెలోగా ఫార్మా శాస్త్రవేత్త డాక్టర్ రుద్రంగి ఎంపిక



సూర్యాపేట(జనంసాక్షి):
సూర్యాపేటకు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ శాస్త్రవేత్త డాక్టర్ శశి రవి సుమన్ రుద్రంగి ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్ ఫెలో గా ఎన్నికయ్యారు.రసాయన ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ తయారీ రంగాల్లో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం లభించింది.ప్రస్తుతం ఆయన ఐర్లాండ్‌లోని ఒలేమా ఆంకాలజీ సంస్థలో అసోసియేట్ డైరెక్టర్ సిఎంసి డ్రగ్ ప్రొడక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.రసాయన ఇంజినీరింగ్ రంగంలో అసాధారణ నాయకత్వం, సాంకేతిక నైపుణ్యం, పరిశ్రమ అభివృద్ధికి విశేష సేవలు అందించిన సీనియర్ నిపుణులకు మాత్రమే ఈ ఫెలోషిప్ లభిస్తుంది.డాక్టర్ రుద్రంగి ఫార్మాస్యూటికల్ సైన్స్, కెమికల్ ఇంజినీరింగ్ రంగాల కలయికలో విశేష కృషి చేశారు.కెమిస్ట్రీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ కంట్రోల్స్ ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, తయారీ సాంకేతికత, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, ప్రాసెస్ స్కేల్-అప్, వినూత్న ఔషధాల అభివృద్ధి, వాణిజ్యీకరణ వంటి కీలక విభాగాల్లో ఆయనకు విశేష అనుభవం ఉంది.సూర్యాపేటకు చెందిన డాక్టర్ రుద్రంగి ఇప్పటికే రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా గుర్తింపు పొందడంతో పాటు చార్టర్డ్ సైంటిస్ట్, చార్టర్డ్ కెమిస్ట్ హోదాలను కూడా పొందారు.ఈ సందర్భంగా డాక్టర్ రుద్రంగి మాట్లాడుతూ ఐకెమ్ఈ ఫెలోగా ఎన్నిక కావడం తన వృత్తి జీవితంలో ఒక గొప్ప మైలురాయి అని అన్నారు.వినూత్నత, శాస్త్రీయ ప్రతిభ, పరస్పర సహకారంతో ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ అభివృద్ధికి, ప్రపంచవ్యాప్తంగా రోగుల జీవితాలను మెరుగుపరిచే వినూత్న ఔషధాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట (జనంసాక్షి):
రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఇమాంపేట కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖలు రాశారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు.ఇతర ఉద్యోగులతో సమానంగా సెలవులు వర్తింపచేయాలన్నారు. గతంలో చేసిన సమ్మె కాలానికి జీతం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ సూర్యాపేట స్పెషల్ ఆఫీసర్ నారాయణమ్మ, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.బాల సైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టీపీ జనార్దన్ రావు, అనంతగిరి మండల అధ్యక్షులు ఎం.ఉపేందర్, సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, కట్టా వెంకటేశ్వరరావు, ఆర్.సురేందర్, ఏ.అశోక్, రాములు, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ల రక్షణ మా బాధ్యత ఎస్సై నాగరాజు



నూతనకల్ జూలై21( జనంసాక్షి)
సీనియర్ సిటిజన్ల రక్షణ మా బాధ్యత అని ఎస్సై నాగరాజు అన్నారు. మంగళవారం నూతన్‌కల్ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్ల రక్షణ కమిటీకి సంబంధించిన ఐదుగురు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్, వయోవృద్ధుల భద్రత, రక్షణ,సంక్షేమం వారి సమస్యల పరిష్కారంపై చర్చించారు.సీనియర్ సిటిజన్లు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా పోలీసులను సంప్రదించాలని వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమావేశంలో తెలిపారు. సీనియర్ సిటిజన్ల సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నారాయణరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన యాగం

సూర్యాపేట (జనంసాక్షి):



జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీసుదర్శన జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, రామానుజాచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే సుదర్శన భగవానునికి నవకలశ తిరుమంజన స్నపనం నిర్వహించి, కలశస్థాపన అగ్నిప్రతిష్ట శ్రీసుదర్శన శతనామార్చనలతో విశేష పూజలు నిర్వహించి సుదర్శన యాగం నిర్వహించారు.మధ్యాహ్నం మహాపూర్ణాహుతి నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా వేణుగోపాలాచార్యులు సుదర్శన భగవానుని వైభవాన్ని భక్తులకు తెలిపారు.ఆనందం, ఆరోగ్యం, గ్రహబాధలు, దృష్టి దోషాలు తొలగాలంటే సుదర్శన యాగం జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సభ్యులు, ఆండాళ్ గోష్టి వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వంగపల్లి ఖంఊా పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య




యాదగిరిగుట్ట జూలై 21 (జనంసాక్షి)
యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఖంఊా) పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఖంఊా చైర్మన్ శ్రీ నెమ్మాని సుబ్రహ్మణ్యం , పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యం ని ఖంఊా కార్యాలయంలోని చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి, పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరింపజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య నూతన చైర్మన్‌ను శాలువాతో సన్మానించి, రైతులకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలను పారదర్శకంగా అందించడంలో ఖంఊా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సహకార సంఘాలు రైతులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.



## ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ చట్టం అమలు చేయాలి

### ఐద్వా, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన




భువనగిరి, జూలై 21 (జనంసాక్షి)
మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించే 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం? 2023 ను ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) డిమాండ్ చేశాయి.ఈ మేరకు భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఐద్వా, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ సీత, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ అమలును జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) తో ముడిపెట్టడం సరికాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళా రిజర్వేషన్ చట్టం?2023 అమలులో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని, చట్టంలో పొందుపరిచిన 15 సంవత్సరాల గడువు నిబంధనను తొలగించాలని కోరారు. మహిళలకు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.ఈ నిరసనలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు సుగుణ, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు మాయరాణి, ఎన్‌పీఆర్‌డీ జిల్లా నాయకురాలు కొత్త లలిత, జిల్లా నాయకులు గంధమల్ల బాలమణి, గద్దం పద్మ, లక్ష్మీ నర్సమ్మ, కొమ్మిడి లత, అంబటి లలిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో సర్ పై సమీక్ష సమావేశం

## ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య





**రామన్నపేట, జూలై 21 (జనంసాక్షి):** రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సర్ ఓటరు నమోదు ప్రక్రియపై బిఎల్‌ఎలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నకిరేకల్ నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ ముప్పా విజయ్ బాబు, ఈఆర్ఓ లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. మండలంలో ప్రతి బూత్ పరిధిలో 100% ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పూర్తి అయ్యేలా బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో కష్టపడాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు వదిలిపెట్టకుండా, ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని అభినందించారు. చివరి దశకు చేరుకున్న ఈ ప్రక్రియను అదే నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటు అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో సర్ కార్యక్రమం అమలులో యాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. అలాగే ఓట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, బిఎల్ఎ లు, సీనియర్ నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, సాల్వేర్ అశోక్, జెల్లా వెంకటేశం, గుత్తా నరసింహారెడ్డి, ఎండి అక్రమ్, నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు అంగడి నాగరాజుకు ఘన సన్మానం

**భువనగిరి, జూలై 21 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా నియమితులైన అంగడి నాగరాజును ఎమ్మెల్యే తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కీలక పాత్ర పోషించాలని, ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి, సేవల మెరుగుదలకు ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎండీ జహంగీర్, పోకల యాదగిరి, బర్రె జహంగీర్, శ్రీకాంత్, బిస్కుంట్ల సత్యనారాయణ, తాడూరి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## షాపుల నిర్వాహకులకు పోలీసుల కౌన్సిలింగ్

### సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**హుజూర్‌నగర్ జూలై 21 (జనంసాక్షి):** పట్టణ పరిధిలోని వివిధ రకాల షాపుల నిర్వాహకులకు మంగళవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. హుజూర్‌నగర్ రెండవ ఎస్ఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమాన్ నాయక్ మాట్లాడుతూ షాపుల నిర్వాహకులు అందరూ తమ షాపుల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. షాపుల పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు, భద్రతకు సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బంది , షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని కలిసిన హుజూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు

**హుజూర్ నగర్, జూలై 21, జనంసాక్షి :** మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న సందర్భంగా, ఈనెల 18న జగదీశ్ రెడ్డి జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 29న హుజూర్‌నగర్‌లో జరగనున్న డా. కే ఎల్ ఎన్ రెడ్డి మనవరాలి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఆహ్వానించారు.

**పార్టీ బలోపేతంపై చర్చ**

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన విధి, విధానాలపై జగదీశ్ రెడ్డితో చర్చించారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ, సార్ ప్రక్రియ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకుని అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో బూత్ లెవెల్ అధికారులకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేసేలా అధికారులను సంప్రదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, డా. కె.ఎల్.ఎన్ రెడ్డి, నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, పాలకీడు మాజీ మండల అధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి చెన్నబోయిన సైదులు, బీఆర్ఎస్ నాయకులు ఎల్లబోయిన లింగయ్య, షేక్ అలీ, గువ్వల వీరన్న, పసుపులేటి సైదులు, బానోత్ రామారావు, మల్లెపల్లి నరసింహారావు, సుదర్శన్, గురవయ్య, అశోక్, సక్రు నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షుడిగా రేణుకుంట్ల వెంకటయ్య



**చింతపల్లి, జులై 21(జనంసాక్షి):** నల్లగొండ జిల్లా మేరు సంఘం అధ్యక్ష ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రేణుకుంట్ల వెంకటయ్య మేరు నల్లగొండ జిల్లా మేరు సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల వెంకటయ్య మేరు మాట్లాడుతూ, మేరు కులాన్ని గుర్తించి మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టైలరింగ్ వృత్తిపై ఆధారపడిన మేరు కులస్తులకు ఉచిత విద్యుత్ అందించాలని, 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మేరు బంధువులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల కుట్టు పనులను మేరు కార్పొరేషన్ ద్వారా మేరు కులానికి చెందిన టైలర్లకు అప్పగించాలని, అర్హులైన మేరు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు...

## ఆల్ ఇండియా బార్ పరీక్షల్లో మోటకొండూరు వాసి ప్రతిభ

### తెలంగాణ హైకోర్టు న్యాయవాదిగా గంధమల్ల కరుణాకర్

### అభినందించిన జ్యుడీషియల్ అధికారులు, గ్రామస్తులు



**మోటకొండూరు, జులై 21 (జనం సాక్షి):** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో మోటకొండూరు మండలానికి చెందిన యువకుడు జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచాడు. మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల కరుణాకర్ ఈ పరీక్షల్లో విశేష ప్రతిభ చూపి ఉత్తీర్ణత సాధించారు. ఈ బార్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో కరుణాకర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో శాశ్వత న్యాయవాదిగా (అడ్వకేట్) నియమితులయ్యారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి జాతీయ స్థాయి న్యాయవాద పరీక్షల్లో సత్తా చాటిన కరుణాకర్‌ను పలువురు జ్యుడీషియల్ అధికారులు, సీనియర్ న్యాయవాదులు, నాంచారిపేట గ్రామస్తులు, యువకులు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో ప్రజలకు మరింత న్యాయ సేవ చేయాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సుదర్శన హోమం

**హాలియా జనం సాక్షి జూలై 21**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రతాప్ నగర్ లో కొలువైన. శ్రీ స్వయంబు వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు మంగళవారం నాడు ఆలయ అర్చకుడు గోవర్ధన రాఘవాచార్యులు మరియు స్థానాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన స్వామి తిరునక్షత్రం సందర్భంగా భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహించారు భగవత్ ఆరాధన. పంచామృత అభిషేకం. మూల మంత్ర హోమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు. భాగ్య. చంద్రకళ. పద్మ. లావణ్య. దాసు నాయక్ వరలక్ష్మి. విజయ. శ్రీనాథచార్యులు తదితరులు పాల్గొన్నారు



# దిలావర్‌పూర్‌లో భూముల పునః సర్వేపై అవగాహన

○రైతులు, గ్రామస్తులకు వివరాలు తెలిపిన రెవెన్యూ అధికారులు
○తెలంగాణ సర్వే చట్టం ప్రకారం పకడ్బందీగా రీ-సర్వే

**మోటకొండూరు, జూలై 21(జనంసాక్షి):-** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల పునః సర్వే (రీ-సర్వే) కార్యక్రమంపై మంగళవారం మోటకొండూరు మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో రైతులకు, ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం-1923 లోని సెక్షన్ 6(1) కింద ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన గ్రామాల్లో ఈ భూముల పునః సర్వేను చేపడుతున్నారు. ఇందులో భాగంగానే దిలావర్‌పూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు పర్యటించి, ఈ సర్వే ఎలా జరగనుంది, దీనివల్ల రైతులకు కలిగే లాభాలు ఏంటి అనే విషయాలను గ్రామస్తులకు వివరించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూముల హద్దు లను స్పష్టంగా నిర్ణయించు కోవడానికి సర్వే అధికారు లకు రైతులు తగిన సహ కారం అందించాలని ఈ సందర్భంగా అధికారు లు కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల తహసీల్దార్, దిలావర్‌పూర్ గ్రామ సర్పంచ్, మండల గిర్దావర్లు, సర్వేయర్, వార్డు సభ్యులు మరియు అధిక సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి

### సిఐ జి. మన్మధ కుమార్

**చౌటుప్పల్, జూలై 21(జనంసాక్షి)**
యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ఎస్పీ, చౌటుప్పల్ డీఎస్పీ ఆదేశాలు, మార్గదర్శకత్వంలో చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వీవీఆర్ గార్డెన్స్‌లో విద్యార్థులు, యువత కోసం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి లాంటి వాటి వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, సమాజంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతాయన్నారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో ముందుకు సాగాలని విద్యార్థులు, యువతకు సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను పరిశీలించిన ఇంద్రారెడ్డి



చింతలపాలెం (జనంసాక్షి) చింతలపాలెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎసిఐఆర్) ప్రక్రియలో భాగంగా బిఎల్ఓ ల ద్వారా నడుస్తున్న ఓటర్ సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తప్పు లు జరగకుండా ప్రతి ఒక్కరి ఓటు తప్పు నిసరిగా నమోదు చేయవలసిందిగా బిఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో బిఎల్ఓ లు లక్ష్మి, జ్యోతి, నిర్మల, జానిపాషా, దస్తగిరి, బంటు వీరితో పా టు నాయకులు వెంకటరెడ్డి, సురేందర్, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగాయపల్లి తండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ

**తుర్కపల్లి జూలై 21 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండలం నాగాయ పల్లి తండాలో సీత్లా భవాని పండుగను గిరిజనులు వైభవంగా జరుపుకున్నారు. లంబాడి మహిళలు సాంప్రదాయాలు దుస్తులలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలు బాగుండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజన నృత్యలతో తండాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ధరావత్ ప్రవీణ్ నాయక్, నరేందర్ నాయక్, యూత్ అధ్యక్షులు మంగ నాయక్ నాయక్ రవి నాయక్ నరేష్ నాయక్ సురేష్ నాయక్ రమేష్ నాయక్ సురేష్, శ్రీకాంత్, తండా పెద్దమనుషులు, మహిళలు, తండావాసులు పాల్గొన్నారు.





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో మంగళవారం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన సూర్యాపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



## 25 సంవత్సరాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, జూలై 21( జనం సాక్షి )**
భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి టేకులసోమారం వయా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బస్సు సర్వీసు ఏర్పాటు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం కలిగిందని, గ్రామ ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ డిఎం సురేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు మంగళవారం జిల్లా కేంద్రంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫేజ్ 1, ఫేజ్ 2 లలో నెలకొన్న పలు సమస్యలను లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రహదారులు, కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రస్తుతం ఒక్క బోర్ మాత్రమే ఉండటంతో తీవ్ర నీటి సమస్య ఎదురవుతోందని, వెంటనే మరో అదనపు బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను పూర్తిగా విన్న ఆయన సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వారాహి మాతకు ప్రత్యేక పూజలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఆషాడమాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయంలో మంగళవారం వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు ఉన్నత వారాహిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని వారాహి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉన్నత వారాహి మాత గొప్పదనాన్ని భక్తుల వివరించారు. అమ్మవారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించారు. శ్రీచక్ర కుంకుమార్చన, గులాబీపూలతో అర్చనను నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా, అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాష్ రావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, దేవరశెట్టి సోమయ్య , వందనపు వెంకటేశ్వర్లు, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం, భక్తులు గజ్జి నవీన్, నీలిమ, తాళ్లపల్లి సత్యనారాయణ, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి, నూక ముత్యాలమ్మ, బచ్చు నీరజ, గాయం శ్రీదేవి , విద్య, విజయశ్రీ , భూపతి లక్ష్మీ, బుశిరెడ్డి రవీందర్ నాథ్ రెడ్డి, పులిజాల లక్ష్మీ కళ, గుంటూరు శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# పోడు రైతులకు అండగా ఉంటా..

## అధైర్యపడొద్దు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

○ఫారెస్ట్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

○గాయపడిన గిరిజన రైతులకు పరామర్శ.. మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలింపు

○ఎలకలగూడెం, కొత్తూరు గ్రామాల్లో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సానుభూతి

**జనం సాక్షి అశ్వాపురం, జూలై 21:** పినపాక నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న పోడు భూముల వివాదాల్లో గాయపడిన గిరిజన రైతులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం స్థానిక ఎమ్మార్వో సంబంధిత ఫారెస్ట్ అధికారులతో స్వయంగా కలిసి పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వేములూరు, మనుబోతులపాడు గ్రామాల్లో బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గిరిజనులు, పోడు రైతుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ రైతులను ఒంటరిగా వదిలిపెట్టబోమని భరోసా ఇచ్చారు.వేములూరు గ్రామంలో గాయపడిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భద్రాచలం తరలించే ఏర్పాట్లు చేయించారు. మనుబోతులపాడులో ఫారెస్ట్ అధికారుల దాడికి గురైన గిరిజనులను పరామర్శించిన ఎమ్మెల్యే, మహిళలపై బూట్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఒక మహిళను జుట్టు పట్టుకుని లాగి, కిందపడేసి కాలితో తొక్కడం అత్యంత అమానుష చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు."పోడు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం మీ వెంటే ఉంటుంది.



పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. బాధ్యులపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయి. గిరిజనులపై చట్టవ్యతిరేకంగా వ్యవహరించే వారిని ఉపేక్షించం."

**ఎమ్మెల్యే పాయం.**

దాడికి పాల్పడిన ఫారెస్ట్ అధికారి సంపత్‌ను తక్షణమే సస్పెండ్ చేసినట్లు, ఎఫ్ఆర్ఓతో పాటు మరో ముగ్గురు అధికారులకు మెమోలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామానికి చెందిన గొర్రె సత్యం, అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన కొండ్రు రాజులు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులతో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



# కేంద్ర బృందం ప్రశంసలు అందుకున్న రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ

**మద్రిగూడ, జూలై 21 (జనం సాక్షి):** మద్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర బృందం ప్రశంసలు అందుకున్నాయి. ఈ నెల 14వ తేదీన గ్రామాన్ని సందర్శించిన కేంద్ర బృందం వికసిత్ భారత్– జి రామ్ జి కార్యక్రమంతో పాటు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, గ్రామ మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కేంద్ర బృందం పర్యటన విజయవంతం కావడానికి విశేషంగా శ్రమించిన రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్, ఉమ్మడి నల్గొండ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు లపంగి నరసింహ, అసిస్టెంట్ ఎస్. యాదయ్య, గ్రామ కార్యదర్శి నజీర, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్థాయి సిబ్బందిని శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో మద్రిగూడ ఎంపీడీఓ జి.పి. మునయ్య, ఏపీవో సి.హెచ్.జయరాజు, ఈసీ వివేక్ సాగర్, టి ఎ టి. నరసింహ, బి. వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ డి. మల్లయ్య, మురళీధర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి, కార్యాలయ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురంలో ఘనంగా సీతలా పండుగ

### - ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో రాహుల్



**బూర్గంపహాడ్ జూలై 21 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో బంజారా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సీతలా పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ హాజరై తండావాసులతో కలిసి పండుగలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలు దేశానికి గర్వకారణమని, వాటిని భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తండావాసులకు లంబాడి భాషలో శుభాకాంక్షలు తెలియజేసి అందరినీ ఆనందపరిచారు. సీతలా పండుగను పశుసంపద అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, గ్రామ శ్రేయస్సు కోసం భక్తిశ్రద్ధలతో నిర్వహించే విశిష్ట పండుగగా పేర్కొన్న రాహుల్, తండావాసులు తమ సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ ఐకమత్యంతో వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తండా పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలు, ఆచారాలతో సీతలా పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు తేజావత్ గోవిందు, తేజావత్ ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ నరసింహ, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, ఎన్ఆర్ఐ తేజావత్ జానకిరామ్ నాయక్, భూక్యా సీతారాం నాయక్, బానోత్ లింగా నాయక్, భూక్యా సైదులు, రామారావు, మోహన్‌తో పాటు తండా పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువత, తండావాసులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం 107 రైల్వే గేట్‌కు మోక్షం..

## ఆర్ఓబీ నిర్మాణంపై కదిలిన రైల్వే శాఖ



చింతకాని, జూలై 21(జనంసాక్షి ) చింతకాని మండలంలోని రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు తొలి అడుగు పడింది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన రైల్వే శాఖ ఉన్నతాధికారులు మంగళవారం గ్రామాన్ని సందర్శించి నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

మండల తహసీల్దార్ బబ్బి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ, ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కాకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

సమావేశంలో ఆర్ఐ ఏకవీర్, జీపీఓ మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి నల్లగట్ల మురళీకృష్ణ, గ్రామ పెద్దలు తిరుపతి గోవిందరావు, తూము అంజయ్య, వార్డు సభ్యుడు పిన్నెల్లి శ్రీనివాస్, కొక్కిరేణి సీతతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో 107 రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు.గ్రామ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్ఓబీ నిర్మాణానికి అధికారుల హామీతో ఆశలు చిగురించాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట దీక్షలు మాల మహానాడు



**మాడుగులపల్లి జూలై 21 (జనం సాక్షి ):** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మరియు రోస్టర్ పాయింట్ల సవరణకై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ ముందు చేపట్టే రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని మాల మహానాడు మాడుగులపల్లి మండల అధ్యక్షుడు జక్కు నాగరాజు కోరారు ఈ మేరకు మంగళవారం మాడుగులపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా జక్కు నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం మాలలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధి నియామకాలలో మాలలకు రావలసిన ప్రాతినిధ్యాన్ని కాపాడుకునేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి రోస్టర్ పాయింట్లను సవరించాలని డిమాండ్ చేశారు ఉమ్మడి జిల్లా పరిధిలోని మాల బంధువులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట నిర్వహించే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న వర్ష పాశుపత వరుణ యాగము



**యాదగిరిగుట్ట టెంపుల్ జూలై 21 (జనంసాక్షి)** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కొండపైన అనుబంధం ఆలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో "వర్ష పాశు పత వరుణ యాగము" కొనసాగుతుంది. రెండవ రోజు వరుణ యాగంలో భాగంగా మండపారాధనాలు, పారాయణలు, శివా పంచాక్షరీ మూల మంత్ర జపలు, విరాటపర్వ పారాయణలు, వరుణ మూలమంత్ర జపలు, అగ్ని ప్రతిష్ట పూజలతో పాటు వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు. ఈ నెల 23 వ తేదీ వరకు వరుణ యాగం నిర్వహించనున్నారు ఆలయ అర్చకులు. రాష్ట్రం సస్యశ్యామలం గా ఉండి వర్షాలు సమృద్ధిగా కురవలని, పాడి పంటలు విలసిల్లి విశ్వ శాంతి కోసం వరుణ యాగం చేపట్టారు. పూజల్లో ఆలయ ఈఓ భవాని శంకర్, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్కు బిజెపి వినతిపత్రం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 21.( జనం సాక్షి )**
సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల కేటాయింపుల్లో జరిగిన భారీ కుంభకోణంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో భగ్గుమంది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన అత్యంత విలువైన పారిశ్రామిక భూములను పొరుగు రాష్ట్రానికి చెందిన ప్రైవేటు సంస్థకు కారుచౌకగా ధారాదత్తం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నాడు బీజేపీ శ్రేణులు కదం తొక్కాయి. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున జిల్లా కలెక్టరేట్కు తరలివెళ్లి, ఈ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక రైతులు పండించే పత్తి, మిర్చి, మామిడి వంటి వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు చేసి వారికి గిట్టుబాటు ధర కల్పించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ పార్క్ లక్ష్యాన్ని పాలకులు తుంగలో తొక్కారని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన' పథకం కింద మంజూరైన సుమారు రూ. 50 కోట్ల నిధులతో ఈ ఫుడ్ పార్క్ను అభివృద్ధి చేశారని, కానీ ఇప్పుడు ఆ ఫలాలను ఆంధ్రప్రదేశ్కు చెందిన దీపక్ నెక్స్ జెన్ అనే ఆక్వా ప్రాసెసింగ్ సంస్థకు అప్పనంగా కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎకరాకు రూ. 51 లక్షలుగా ఉన్న భూమి ధరను, కేవలం ఈ సంస్థకు మేలు చేయడం కోసం నిబంధనలకు విరుద్ధంగా రూ. 25 లక్షలకు తగ్గించి ఏకంగా 72 ఎకరాలను కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

బహిరంగ మార్కెట్లో ఫుడ్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఎకరా భూమి విలువ రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకు పలుకుతోందని, ఆశ్చర్యకరంగా ఇదే దీపక్ నెక్స్ జెన్ సంస్థ ఫుడ్ పార్క్ పక్కనే రహదారి సౌకర్యం కోసం ఒక ప్రైవేట్ రైతు వద్ద ఎకరా



భూమిని ఏకంగా రూ. 75 లక్షలకు కొనుగోలు చేసిందని కోటేశ్వరరావు గుర్తుచేశారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద అంత భారీ ధరకు భూమి కొన్న సంస్థకు, ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఫుడ్ పార్క్ భూమిని మాత్రం ఇంత తక్కువ ధరకు అమ్మి ప్రజాధనాన్ని బహిరంగంగా లూటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లాలో సాగు అంతగా లేని రొయ్యలు, చేపల దాణా పరిశ్రమకు పెద్దపీట వేయడం వల్ల స్థానిక రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

తక్షణమే ఈ అక్రమ భూ కేటాయింపులను రద్దు చేయాలని కలెక్టర్కు అందించిన వినతిపత్రంలో బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ భారీ అవినీతిపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ , సీబీఐ ద్వారా సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అలాగే ప్రాజెక్టు పెట్టుబడులు, నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, గతంలో బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్రెడ్డి సైతం ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్కు ఫిర్యాదు చేశారని, అవసరమైతే ఈ పోరాటాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్తామని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, నరుకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాజీనామా చేయకుంటే రైతాంగా పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమం

## పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్

**టేకులపల్లి, జూలై 21(జనంసాక్షి):**
నీట్ పేపర్ లీకేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, రాజీనామా చేయకుంటే రైతాంగ పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమం చేపడతామని పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివా నాయక్ హెచ్చరించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీ లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు - విద్యార్థుల పైన లాఠి చార్జీ, టియ్యర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత 2 నెలల నుండి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ, రాజ్యాంగం ని చేతులో పట్టుకొని, అంబేద్కర్ ఫోటో తో దేశ వ్యాప్తంగా శాంతి యుతంగా ఆందోళన, నిరసన కార్యక్రమం చేస్తున్న నిరుద్యోగ యువత పై, నీట్ విద్యార్థుల పై లాఠి ఛార్జి చేయడం, టియ్యార్ గ్యాస్ తో కాల్పులు జరపడం సిగ్గు చేటు అని,దేశభక్తి అంటే లాఠి ఛార్జి చేసి కాల్పులు జరపడమేనా ? అని, నరేంద్ర మోడీ విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ ని భర్తరఫ్ చేయాలనీ,భారత రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, దేశంలో రోజురోజు కి నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడం లో బీజేపీ, మోడీ ప్రభుత్వం విఫలం అయిందని, ఒక సంవత్సరంలో కోటి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని, మోడీకి అంబానీ, ఆధాని పట్ల ప్రేమ,భక్తి ఉన్నట్లు దేశ భవిష్యత్తు పట్ల, విద్యార్థుల పట్ల భక్తి లేదని, ఎన్ టి ఏ ను రద్దు చేయాలనీ,విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ,లేకుంటే ఢిల్లీ లో రైతులు చేసిన ఉద్యమ స్ఫూర్తితో, అదే తరహాలో నిరుద్యోగ యువత, విద్యార్థులు కలిసి దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పి వై ఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

**భద్రాచలం జూలై 21 (జనంసాక్షి)**
దేశం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన అన్నారు. భద్రాచలంలో మంగళవారం ప్రగతి శ్రీరామ మహిళా సంఘం పట్టణ కమిటీ సమావేశం ఆర్ శారద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కల్పన పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో డీలిమినేషన్ 2011 తో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దేశంలో మహిళల జనాభా సగభాగం ఉన్నప్పటికీ శాసనసభ, పార్లమెంటులో తగిన ప్రాధాన్యత లేకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఈ డిమాండ్లను స్పష్టమైన మద్దతు ప్రకటించి పార్లమెంటు సమావేశంలో తమ గలాన్ని వినిపించాలని, మహిళలకు రూ.2500 ఇస్తామని ప్రతి పేద మహిళలకు ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని, వితంతు, వృద్ధులకు ,పెన్షన్ ఒంటరి, మహిళలకు పెన్షన్లు ,వికలాంగులకు పెన్షన్లు పెంచి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలికలపై హత్యలు, అత్యాచారాలు రోజు రోజుకి పెరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టే చర్యలు తీసుకోవాలని వాటి అన్నిటిపై ప్రగతిశీల మహిళా సంఘం పోరాడుతుందని మహిళల సమస్యలపై నిరంతరం పోరాడే మహిళా సంఘం లో సభ్యులుగా చేరి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి, డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ శారద, మండల నాయకులు కే కుమారి, వన్నెల రవి కుమారి, ఐతం సత్యవతి, వరుస నాగరత్నం, గొట్టాల శాంతమ్మ, గొట్టాల రమణ దేవి, ఎస్ కే పిర్దోజ్ ,భక్తుల రాణి, టి రేవతి పాల్గొన్నారు.






# సాంకేతిక లోపంతో చేజారిన ఫీజు రీయింబర్స్మెంట్..

## విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే పాయం

**పినపాక జూలై 21(జనం సాక్షి):**
పినపాక మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన గాదుదుల దీక్షిత ఇంటర్లో 992 మార్కులు సాధించి, టీజీ ఈఏపీసెట్లో మంచి ర్యాంకుతో ఇంజినీరింగ్ సీటు పొందింది. అయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్లో జరిగిన సాంకేతిక లోపం కారణంగా ప్రభుత్వ కేటగిరీకి బదులుగా ప్రైవేట్ కేటగిరీలో నమోదు కావడంతో రూ.64 వేల ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తోగూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్ ద్వారా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన ఈఏపీసెట్ కన్వీనర్కు సిఫార్సు లేఖ అందజేశారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు రీ-వెరిఫికేషన్ నిర్వహించి లోపాన్ని సరిదిద్దడంతో దీక్షితను తిరిగి ప్రభుత్వ కేటగిరీలో చేర్చారు. దీంతో ఫీజు రీయింబర్స్మెంట్కు మార్గం సుగమమైంది. తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు దీక్షిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటర్లో 992 మార్కులు సాధించిన దీక్షితను శాలువాతో సత్కరించి అభినందించారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వెంటనే ఇవ్వాలి

## టేకులచెరువు గ్రామంలో సీపీఎం డిమాండ్

**బూర్గంపహాడ్ జూలై 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం టేకులచెరువు గ్రామానికి చెందిన 40 మంది నిరుపేద కుటుంబాలకు మంజూరైన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే అందజేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టేకులచెరువు గ్రామానికి చెందిన 40 కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల జాబితాను ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ ఇళ్లను అప్పగించకపోవడం బాధాకరమని అన్నారు. ఇంకా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో పాటు తాగునీటి సదుపాయం, విద్యుత్ వైరింగ్, రహదారులు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడం దారుణమని విమర్శించారు. వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేసి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, టేకులచెరువు సర్పంచ్ సైదమ్మ, శాఖ కార్యదర్శి బోల్ల శ్రీశైలం, బిచ్చం, కాక రాఘవమ్మ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## చర్ల పీఏసీఎస్ చైర్మన్ పదవి బండారు రామకృష్ణకే ఇవ్వాలి

**- మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల డిమాండ్**

**- డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు వినతి**



**చర్ల, జూలై 21 (జనంసాక్షి) :**
గత 30 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న సీనియర్ నాయకుడు బండారు రామకృష్ణకి చర్ల పీఏసీఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలని చర్ల మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ, బండారు రామకృష్ణ గతంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్ని ఇబ్బందులు వచ్చినా కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తూ, కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్నారని కొనియాడారు. 30 ఏళ్ల సేవలను గుర్తించి చర్ల పీఏసీఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలని, పదవికి ఆయన అర్హుడని తెలిపారు.
అదేవిధంగా గతంలో చర్ల మండల అధ్యక్షుడి నియామకం ఏకపక్షంగా జరిగిందని, సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకుల మనోభావాలను విన్న డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి తగిన స్థానం లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేరిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఉండదు.



మెజార్టీ నాయకుల అభిప్రాయం మేరకే పార్టీ పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, మాజీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జితేంద్ర నాయుడు, పలువురు సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**సి జే పి కార్యకర్తలపై లాఠీచార్జిను ఖండించండి**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**టేకులపల్లి, జూలై 21(జనంసాక్షి):**
కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గత 15 రోజులుగా జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన చేస్తున్న సిజెపి కార్యకర్తలపై పోలీసు లాఠీచార్జిని భాష వాయు గోళాలను ప్రయోగించడం, విద్యార్థులను చితక బాధటం,మహిళా విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించి వారి దుస్తులను చించి వేయడం లాంటి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలను ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం టేకులపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ ఐ కె యం ఎస్)మండల కార్యదర్శి భూక్య హర్జ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఎట్టి నరసింహా రావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ నీట్ ఎగ్జామ్ పేపర్, ఉద్యోగ నియామక పేపర్స్ నిరంతరంగా లీకులు అవుతున్న సందర్భంగా బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పై పోలీసు ఉక్కు పాదం, కేంద్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నీట్ పేపర్ లీక్ కారణంగా లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. సుమారు 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని దీనికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చిత్తశుద్ధి లేని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల ను టెర్రరిస్టులని, పాకిస్తాన్ ఉగ్రవాదులనీ,అర్బన్ నక్సలైట్ లని ముద్రలు వేస్తూ విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని నీరుగార్చాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ ను నరేంద్ర మోడీ రాకుమారుడిలా పెంచి పోషించినట్లు పోషిస్తుందని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ దమన కాండను ఆపాలని లేని ఎడల దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వానికి యువకులు, విద్యార్థులు ప్రజాస్వామ్య వాదులు, మేధావులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు బోడ మంచా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తరుణ్, అరవిందు, సైదులు,మహేష్, సందీప్,బాబురావు,ప్రవీణ్ కుమార్,పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## సులానగర్ పిహెచ్‌సి లో బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం

**టేకులపల్లి, జూలై 21(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ఉద్యోగులకు మంగళవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఆరోగ్య విస్తరణాదికారి దేవా, సూపర్వైజర్లు ఘోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎం లు లలిత, ఎల్లమ్మ, నాగలక్ష్మి, రమా కుమారి, సుజాత, మానస, పదిమంది ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఱ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరై, బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. వారు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించిన సేవలను కొనియాడుతూ కొత్త బాధ్యత ల్లో కూడా ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలందిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సేవలను సహోద్యోగులు స్మరించుకుంటూ, వారి సేవలను ప్రశంసించారు. అనంతరం ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకుని, సులానగర్‌లో పనిచేసిన రోజులు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ పూల్ బంతి, ఉపసర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, బానోతు రవి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కందుల దినేష్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్, వైద్యాధి కారులు డాక్టర్ కంచర్ల వెంకటేష్, డాక్టర్ గోపి లాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు నాగభూషణం,వజ్జా పార్వతి,ఆరోగ్య విస్తరణాధికారులు రాంప్రసాద్, హరికిషన్, ఆరోగ్య విస్తరణ అధికారులు, సూపర్వైజర్లు, ల్యాబ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.





## ఇష్టారాజ్యంగా అన్నపురెడ్డిపల్లి శైవక్షేత్ర పాలన..!

**కాలం చెల్లిన ధ్వజస్తంభ రాగి కవచాలు.. గాలికొదిలేసిన నిత్య కైంకర్యాలు**

**ఈవో, సిబ్బంది సమయపాలనపై భక్తుల ఆగ్రహం ? ఆలయ ప్రక్షాళన చేపట్టకుంటే ఉద్యమం హెచ్చరిక**



**అన్నపురెడ్డిపల్లి, జూలై 21 (జనం సాక్షి):**
మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని భక్తులు, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ప్రముఖ శైవక్షేత్రంలో పర్యవేక్షణ లోపంతో ఆలయ నిర్వహణ పూర్తిగా గాడితప్పిందని విమర్శిస్తున్నారు. నిత్య పూజలు, కైంకర్యాలు సక్రమంగా నిర్వహించకపోవడం, ఈవో, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**సమయపాలన మరిచిన ఆలయ యంత్రాంగం**

ప్రతిరోజూ భక్తులతో కళకళలాడాల్సిన ఆలయంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆలయాన్ని నిర్ణీత సమయాలకు తెరవకపోవడం, మూసివేయడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దర్శనం లేకుండానే వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్య పూజలు, కైంకర్యాల్లో కూడా జాప్యం జరుగుతోందని, భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శిథిలావస్థలో ధ్వజస్తంభ రాగి కవచాలు**

ఆలయంలో అత్యంత పవిత్రమైన ధ్వజస్తంభంపై అమర్చిన రాగి కవచాలు కాలక్రమేణా పూర్తిగా దెబ్బతిన్నాయి. కవచాలు ఊడిపోవడం, రంగు మారిపోవడం, శిథిలావస్థకు చేరినా ఇప్పటివరకు వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడం భక్తులను కలవరపెడుతోంది. శాస్త్రోక్తంగా పాత రాగి కవచాలను తొలగించి, కొత్త రాగి కవచాలను అమర్చి ధ్వజస్తంభాన్ని పునర్నిర్మించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి**

ఆలయ నిర్వహణలో నెలకొన్న లోపాలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలు పరిరక్షించేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రక్షాళన చేపట్టకపోతే ఉద్యమం**

ఆలయంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి సమగ్ర ప్రక్షాళన చేపట్టాలని భక్తులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే హిందూ సంఘాలు, భక్తులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి

## అదనపు కలెక్టర్ డా. శ్రీజ



**ఖమ్మం కార్పొరేషన్,జూలై 21( జనంసాక్షి )** కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.

జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర ఎనిమిది రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట్రామ్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ., సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు నీరు లేక రైతన్న ఎదురుచూపు..

**○జూలై నెలాఖరులోనూ ఆశించిన వర్షాలు కురవక రైతాంగంలో ఆందోళన..**

**○ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ సూచన..**

**○మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌పై పెరిగిన ఆశలు..**





**జనంసాక్షి అశ్వాపురం మండలం జులై 21:** జూలై నెలాఖరు సమీపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అశ్వాపురం మండల రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే సుమారు 33 శాతం తక్కువ వర్షపాతం నమోదుకావడంతో వరి సాగు సందిగ్ధంలో పడింది. నాట్లు సిద్ధంగా ఉన్నప్పటికీ సాగునీరు అందక రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ గ్రామాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. తక్కువ నీటితో సాగయ్యే పెసలు, మినుములు, బొబ్బర్లు వంటి పంటలను సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ వరి సాగును కూడా పరిమిత స్థాయిలో చేపట్టాలని సూచించారు. మరోవైపు మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు త్వరగా పూర్తయితే అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు, అమ్మగారిపల్లి, చింతిరియాల, గొందిగూడెం, కేశవాపురం, కుమ్మరిగూడెం, నెల్లిపాక తదితర గ్రామాల చెరువులు నిండి వేలాది ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...**

సీతారామ ప్రాజెక్టు నిర్మించేందుకు భూములు కోల్పోయిన అశ్వాపురం మండల రైతాంగానికి సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేసి ఆగస్టు చివరి నాటికి చెరువులకు నీరు చేరేలా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నాం. సీతారామ ప్రాజెక్టు ఫలాలు స్థానిక రైతులకు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతుల ప్రయోజనాలే మా ప్రాధాన్యం."స్థానిక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైనందున రైతులు పూర్తి విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా పరిస్థితులను బట్టి సాగు చేయాలి.తక్కువ నీటితో సాగయ్యే పెసలు, మినుములు, బొబ్బర్లు వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలి.గ్రామాల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలపై సూచనలు అందిస్తాం.

ఉపాధి హామీ పథకంతో అనుసంధానిస్తూ రైతులకు వ్యవసాయ పొలంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం స్థానిక రైతులు ఆందోళన చెందకుండా ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి పెట్టాలీ.



మండల వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ.

మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు చివరి నాటికి ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీరు అందించే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయి.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది.దాదాపు 16 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. స్థానిక రైతాంగానికి శాశ్వత సాగునీటి పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

స్థానిక రైతాంగానికి మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు చెరువులను నింపేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని స్థానిక రైతాంగం ప్రజలు అభినందిస్తున్నారు.

# బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**○మంచినీటికి మిషన్ భగీరథ నీరే దిక్కు**

**అసౌకర్యాల నడుమనూ మంచి ఉత్తీర్ణత**

**○సాధిస్తున్న పాఠశాల**

**విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి**

**○ప్రహరీ గోడ నిర్మించాలి**

**సీపీఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**

**చుంచుపల్లి, జూలై 21 (జనం సాక్షి):** బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాల, విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యలను అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ వారి సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవన్నారు. ఉన్న కొద్దిపాటి మరుగుదొడ్లు కూడా స్కావెంజర్ లేకపోవడంతో అపరిశుభ్రంగా మారాయని, నీటి సరఫరా లేక దుర్వాసన వస్తోందని తెలిపారు. ఆరో తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదని, మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభం నుంచి వంటకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.అసౌకర్యాల నడుమనూ పదో తరగతి పరీక్షల్లో పాఠశాల మంచి ఫలితాలు సాధిస్తోందని, విద్యార్థుల సంఖ్య కూడా అధికంగా ఉందని అన్నారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తే మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో ప్రభుత్వ పరీక్షల కేంద్రం కూడా కొనసాగుతుండటంతో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఏర్పడుతోందని తెలిపారు. ఏసీజీ సెంటర్‌ను పాత డీఈఓ కార్యాలయానికి తరలిస్తే ఆ గదులను విద్యార్థుల అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు.అనంతరం విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించిన ఆయన.. ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు మూడు వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందించే ఈ కేంద్రంలో మంచినీటి సౌకర్యం కూడా లేకపోవడంతో రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపకేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడల నరసింహారావు, ఎం.ఎస్. ప్రకాష్, సతీష్, బాలకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.










# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల నిరసన కొనసాగింపు

**భద్రాచలం జూలై 21 (జనంసాక్షి)** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు సంఘీభావంగా భద్రాచలంలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు మంగళవారం కూడా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేటీకరణ చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏడీఈ నర్సింహారావు, ఏఏవో లక్ష్మి, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సబ్ ఇంజనీర్లు హరి, తరుణ్, రాకేష్, లిఖిత, మౌనిక, మహిళా ఉద్యోగులు లీలావతి, పుణ్యవతి, దీప్తి, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరుగా విత్తే వరి సాగుపై అవగాహన కార్యక్రమం

**చర్ల, జూలై 21 (జనంసాక్షి) :**
నీటి కొరత, పెరుగుతున్న సాగు ఖర్చుల నేపథ్యంలో రైతులకు ఉపయోగపడే "నేరుగా విత్తే వరి సాగు" పద్ధతిపై భారతీయ వరి పరిశోధనా సంస్థ అవగాహన కల్పించింది. భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఎఅంఖీ-ఎఎఖీఖీ) హైదరాబాద్, ఎస్బీఐ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని లెనిన్‌నగర్, ఉంజుపల్లి, దోసిల్లపల్లి, దేవరపల్లి గ్రామాల్లో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ వరి పరిశోధనా సంస్థ రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్. కవి రాజు రైతులకు శిక్షణ ఇచ్చారు. నేరుగా విత్తే వరి సాగు పద్ధతి, విత్తన శుద్ధి, కలుపు నివారణ, నీటి యాజమాన్యం వంటి అంశాలపై వివరించారు. జ.జజఈ పద్ధతి ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతోపాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు. రానున్న ఎల్‌నినో ప్రభావం కారణంగా కరువు ముప్పు ఉండే అవకాశం ఉందని, అందుకే రైతులు అరుతడుల నీటి పారుదల పద్ధతులను పాటిస్తూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఆఫ్రిద్ మహమ్మద్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నేరుగా విత్తే వరి సాగు వంటి ఆధునిక సాంకేతికతలను రైతులు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైరాడా స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ నవీన్ పాల్గొని రైతులకు తమ సంస్థ అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ప్రాజెక్ట్ యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ఈ పద్ధతిని తమ పొలాల్లో అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# అభివృద్ధి ముసుగులో వినాశనం, అవినీతి : ప్రభుత్వంపై లింగాల కమల్ రాజు ధ్వజం

**మధిర, జూలై 21 (జనంసాక్షి) :**
మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట విధ్వంసం, తీవ్ర స్థాయిలో అవినీతి జరుగుతోందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులతో కలిసి మధిరలోని వైరా ఏరు ఒడ్డున నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై, స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు గుప్పించారు.



నాణ్యతా లోపాలు - అక్రమ మైనింగ్: నిర్మాణాలు చేపట్టేటప్పుడు నిబంధనల ప్రకారం క్వారీ లేదా నిర్ణీత ప్రాంతాల నుంచి మెటీరియల్ తీసుకురావాలి. కానీ, కాంట్రాక్టర్లు స్థానిక ఏట్లో నుంచే అక్రమంగా మట్టి, ఇసుకను జేసీబీలతో తోడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్నారని ఆరోపించారు.

వంతెనలకు ముప్పు: రైల్వే బ్రిడ్జ్, సాధారణ బ్రిడ్జిలకు అతి సమీపంలో కొన్ని వందల ట్రిప్పుల ఇసుక, మట్టి తోడేయడం వల్ల భవిష్యత్తులో బ్రిడ్జిల ఉనికికే తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు.

రైతులకు అన్యాయం: వాల్ నిర్మాణం కోసం పట్టా భూములు కోల్పోయిన రైతులకు ఎంతవరకు పరిహారం ఇస్తారో స్పష్టత ఇవ్వకుండా, అడ్డగోలుగా లాభాలు, కమిషన్ల కోసమే ఈ పనులు చేస్తున్నారని మండిపడ్డారు.

చెక్ డ్యామ్ విధ్వంస కుట్ర: గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మధిరలో నీటి నిల్వలు పెంచేందుకు, భూగర్భ జలమట్టం పెంచేందుకు కోట్లాది రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మించారని తెలిపారు. దానివల్ల మధిరలో తాగునీటి ఎద్దడి తీరిందని, అలాంటి చెక్ డ్యామ్‌ను జేసీబీలతో కూల్చివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

అధికారులకు హెచ్చరిక: చట్టపరమైన నిబంధనలు పక్కనపెట్టి కాంట్రాక్టర్లకు ఊడిగం చేస్తున్న అధికారులకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

గత 75 ఏళ్ల కాలంలో చూడని అవినీతిని, అరాచకాన్ని ఈరోజు మధిరలో చూస్తున్నాం. చెక్ డ్యామ్‌కు కానీ, ప్రజల ప్రయోజనాలకు కానీ భంగం వాటిల్లితే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం."
లింగాల కమల్ రాజు

బిఆర్ఎస్ డిమాండ్:
వైరా ఏటి ఒడ్డున జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి తోడేసే జేసీబీలు, లారీలను వెంటనే నిలిపివేయాలని, పనుల నాణ్యతపై మైనింగ్, ఏడీ అధికారులు వెంటనే క్షేత్రస్థాయికి వచ్చి తనిఖీలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

# ప్రాథమిక ఉపాధ్యాయులకు ఏడు రోజుల సామర్థ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

**చంద్రుగొండ, జూలై 21 (జనంసాక్షి):**



మండలంలోని ప్రాథమిక పాఠశాలల 60 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఏడు రోజుల సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ జూలై 21 నుంచి 27 వరకు జడ్పీహెచ్ఎస్, పోకలగూడెం లో నిర్వహించనున్నారు. కోర్సు డైరెక్టర్‌గా మండల విద్యాశాఖ అధికారి ఎం. సూరయ్య వ్యవహరిస్తుండగా, ఎమ్మార్పీలుగా దేవరం, రవి, వెంకటేశ్వర్లు, రాధా శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలకు అనుగుణంగా సులభతర బోధన పద్ధతులను ఉపాధ్యాయులకు పరిచయం చేసి, బోధనా నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీలు సేవియా, పరమేష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎఫ్ఎల్ఎన్ టీమ్ సభ్యుడు అజయ్ పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై కాంగ్రెస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్

**ఆళ్లపల్లి జూలై 21( జనం సాక్షి )**
ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం పై కాంగ్రెస్ మండల స్థాయి సమావేశం. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ మండల ప్రజలకి ఎస్ ఐ ఆర్ కార్యక్రమం బి.ఎల్.ఓ లకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి సహకారం అందించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి సమిష్టిగా ముందుకు పోవాలని తెలిపారు ప్రతిపక్షాల అబద్ధపు



మాటలు వినకూడదని గత పది సంవత్సరాల పరిపాలనలో దోచుకోవడం తప్ప అభివృద్ధి ఏం చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,ఎండి అత్తర్,కాంగ్రెస్ ఎందుకుపార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఫిజీషియల్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం

## అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరు పారుపల్లి విజయకుమార్



**మధిర, జూలై 21 (జనంసాక్షి) :**
మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ, మధిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే బీఆర్ఎస్ పార్టి లక్ష్యంగా పెట్టుకుందని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. మధిర బ్రిడ్జికి సుమారు 200 మీటర్ల దూరంలో వైరా నది లో పేరుకుపోయిన మట్టిదిబ్బలను తొలగించే పనులు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భాగంగా సాంకేతిక నిపుణుల సూచనల మేరకే జరుగుతున్నాయని తెలిపారు. నది ప్రవాహం సజావుగా కొనసాగేందుకు, నిర్మాణ పనులు సురక్షితంగా పూర్తి కావడానికి ఈ పనులు అత్యంత అవసరమని చెప్పారు. ప్రతి చిన్న అభివృద్ధి పనిని కూడా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని లక్ష్యంగా చేసుకుని విమర్శించడం బీఆర్ఎస్ నాయకుడు కమల్ రాజ్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల మేరకే వైరా నది నుంచి వినియోగిస్తున్నారని, నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను అక్కడే ఉపయోగిస్తున్నారే తప్ప ఎలాంటి అక్రమ ఇసుక తరలింపు జరగడం లేదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మధిర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రతి పనిలోనూ అడ్డంకులు సృష్టిస్తూ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం జరుగుతున్న అభివృద్ధి పనులపై బురదజల్లడం వల్ల అభివృద్ధి ఆగదని, ప్రజలు కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వైరా నది సుందరీకరణ, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం ఆ ప్రాంతం ఎంతో సుందరంగా, ఆకర్షణీయంగా మారి మధిర పట్టణానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురానుందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు చేసే బీఆర్ఎస్ పార్టీ ను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు. ఇకపై కూడా అసత్య ప్రచారాలతో మధిర అభివృద్ధిని ఆపడం ఎవరి వల్లా కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మధిర అభివృద్ధి కోసం నిరంతరం కట్టుబడి పనిచేస్తుంది అని పారుపల్లి విజయకుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# టూరిస్ట్ బస్సు-డి సి ఎం ఢీ - డీసీఎం డ్రైవర్ మృతి




**ఖమ్మం రూరల్, జూలై 21 (జనంసాక్షి):**
ప్రైవేట్ బస్సు డ్రైవర్ అతివేగం అజాగ్రత్త కారణంగా ఓ డీసీఎం డ్రైవర్ అత్యంత విషాదకరంగా మృతి చెందిన సంఘటన ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం సీతంపేట గ్రామానికి చెందిన పూటి తేజ(24) చాపలు పట్టే వాళ్ళతో మోతే మండలం నామవరం గ్రామానికి వెళ్లి వాహనంలో సత్తుపల్లి కి తిరిగి వస్తున్నాడు. ఈ నేపథ్యంలో మార్గం మధ్యలోనే కోదాడ క్రాస్ రోడ్ దగ్గరకు రాగానే ఖమ్మం వైపు నుండి వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ పూటి తేజ తల మొండెం నుంచి వేరయ్యింది. అలాగే బస్సు డ్రైవర్ కి స్వల్ప గాయాలు కావడంతో పాటు ప్యాసింజర్ లకు ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుడు కూటి వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్హెచ్ఓ ముష్కరాజు తెలిపారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న బి ఎల్ ఓ లు..

◆బి ఎల్ ఓ లు బాధ్యతారాహిత్యం వల్ల మందకొడిగా ఓటర్ నమోదు..

◆బిఎల్ఓ లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల తహశీల్దార్ల పై తీవ్రమైన పని ఒత్తిడి..

◆సూపర్వైజర్లు ఇతర అధికారుల సమన్వయ లోపంతో తగ్గిన ఫలితాలు..





**మణుగూరు, జూలై 21 (జనంసాక్షి):** బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో ఆశించిన ఫలితాలు రాకపోవడం వల్ల తహశీల్దార్లపై తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతోంది. జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్) నుంచి వచ్చే ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత బి ఎల్ ఓ లదే అయినప్పటికీ, వారు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల మధ్యలో ఉండే తహశీల్దార్ ఇరుకున పడుతున్నారు. ఈ సమస్య తీవ్రత రోజు రోజుకు పని తీరు మెరుగు పడకపోవడం తో పై అధికారుల నుంచి అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ పోలింగ్ కేంద్రాల్లో తిరుగుతూ సలహాలు సూచనలు ఇస్తున్న ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. కేంద్ర ఎన్నికల సంఘం, కలెక్టర్లు కఠినమైన గడువులు పెట్టడంతో తహశీల్దార్లపై ఒత్తిడి పెరుగుతున్న క్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లు అర్థం చేసుకోవడం లేదు.

బి ఎల్ ఓ లు క్షేత్రస్థాయి పరిశీలన ఆలస్యం చేస్తే, తహశీల్దార్లు ఆ గడువులను అందుకోలేక పైఅధికారుల ఆగ్రహానికి గురవుతున్నారు. బి ఎల్ ఓ లు తప్పులు చేసినా లేదా ఫారాలను పెండింగ్‌లో పెట్టినా, నియోజకవర్గ లేదా మండల స్థాయి బాధ్యుడిగా తహశీల్దార్‌నే సమాధానం చెప్పమని కలెక్టర్లు డిమాండ్ చేస్తారు. అర్హులైన ఓటర్ల పేర్లు చేరకపోవడం లేదా తప్పులు దొర్లడం వల్ల రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు నేరుగా తహశీల్దార్ కార్యాలయం ముట్టడించడం లేదా గొడవకు దిగడం జరుగుతుంది. ఓటర్ లిస్టులో మా పేరు లేదు మాకు బిఎల్ఓ లు ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేదనీ ఫిర్యాదులు చేస్తున్నారు. కిందిస్థాయి వారు సరిగా పనిచేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. తహశీల్దార్లు రోజువారీ రెవెన్యూ పనులు, భూమి వివాదాలు, ప్రోటోకాల్ విధులతో పాటు ఈ ఎన్నికల పనులను కూడా పర్యవేక్షించాల్సి రావడం వల్ల మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారు.

**బి ఎల్ ఓ ల వల్ల కలిగే నష్టాలు:**

బి ఎల్ ఓ లు బాధ్యతారాహిత్యం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాశులైన ఓటర్లకు వారికి అర్థమయ్యేలా వివరించి నమోదు చేయాల్సిన బాధ్యత బి ఎల్ వో ల పై ఉంది. కానీ ఫామ్స్ అందజేసి వదిలేస్తున్నారు. ఈ ఫామ్ ఏం చేయాలో ఎవరిని అడగాలో తెలియక చదువు రాని వారు, వృద్ధులు అయోమయంలో ఉన్నారు. వారికి సరైన అవగాహన లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పెండింగ్ అప్లికేషన్లు ఓటరు చనిపోయినా లేదా వేరే ప్రాంతానికి వలస వెళ్లినా బి ఎల్ ఓ లు వాటిని సరిగ్గా ధృవీకరించకుండా నివేదికలు ఇవ్వడం వల్ల ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగిపోతాయి. దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన కాకుండా వారాల తరబడి పెండింగ్‌లో ఉండిపోతాయి. నాణ్యత లేని సర్వే వల్ల ఇటు ఓటర్లకు అటు అధికారులకు తల నొప్పిగా మారింది. పై అధికారులు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

**మందకొడిగా సర్ ప్రక్రియ:**

ప్రత్యేక సవరణ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సాంకేతిక లోపాలు సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపించడం వల్ల ఈ ప్రక్రియ అనుకున్న వేగంతో పని జరగడం లేదు.

చాలా మంది బి ఎల్ ఓ లు క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి సర్వే చేయకుండా కాలయాపన చేయడం. సాంకేతిక సమస్యలు ఎన్నికల సంఘం అప్లికేషన్లు లేదా ఓటర్ పోర్టల్ సర్వర్లు తరచూ డౌన్ కావడం వల్ల డేటా ఎంట్రీ, వెరిఫికేషన్ ప్రక్రియలు నిలిచిపోవడం. తహశీల్దార్లకు, సూపర్‌వైజర్లకు, బి ఎల్ ఓ ల మధ్య సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దరఖాస్తులు ఎక్కడికక్కడ పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం విధించిన గడువు లోపల ఓటర్ల తుది జాబితా సిద్ధం కాకపోవడం వల్ల అర్హులైన ఓటర్లకు నష్టం జరుగుతోంది రోజుకు ఇన్ని ఇళ్లు సర్వే చేయాలనీ ప్రతి బి ఎల్ ఓ కు రోజువారీ టార్గెట్లు పూర్తి చేయాలనే తహశీల్దార్లు లక్ష్యాలను విధించినా వారి నిర్లక్ష్యం వల్ల మెరుగైన ఫలితాలు రావడం లేదు. మందకొడిగా సాగుతున్న మండలాలపై జిల్లా కలెక్టర్ల ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులైన సిబ్బందికి మెమోలు జారీ చేస్తే తప్ప ఈ ప్రక్రియ గడువు లోపల పూర్తి కాదనే అపోహ ప్రజల్లో బలంగా ఉంది.



**కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి : ఎస్.కె ఉమర్**

**చండ్రుగొండ, జూలై 21 (జనంసాక్షి):** కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చండ్రుగొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఎస్.కే. ఉమర్ మాట్లాడుతూ, పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆరోపించారు. జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రైతు కూలీ సంఘం నాయకుడు ఇస్లావత్ శంకర్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి వరకూటి వెంకట్రావు, రాములు, వెంకటేశ్వర్లు, కారం వెంకటేశ్వర్లు, రమేష్, లక్ష్మి, రవి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై పోలీసు చర్యలు ఖండనీయం

**ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం**

**ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షేక్ వసీం పాషా**



**చండ్రుగొండ, జూలై 21 (జనంసాక్షి):** ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎన్ఎస్‌యూఐ చండ్రుగొండ మండల అధ్యక్షుడు షేక్ వసీం పాషా విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులకు తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచుకునే రాజ్యాంగ హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగే విద్యార్థుల ఆందోళనలను గౌరవించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అన్నదైవం ప్రాజెక్టుకు సీతారామ జలాలు అందించాలి

**వ్యవసాయ మంత్రి తుమ్మలకు రైతుల వినతి**

**1,200 ఎకరాల ఆయకట్టును కాపాడాలని విజ్ఞప్తి ? సానుకూలంగా స్పందించిన మంత్రి**

**అన్నపురెడ్డిపల్లి, జూలై 21 (జనం సాక్షి)** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని అన్నదైవం ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ములకలపల్లిలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి రైతులు తమ సమస్యలను వివరించారు. అన్నదైవం ప్రాజెక్టు ఆయకట్టు కింద సుమారు 1,200 ఎకరాల్లో వ్యవసాయం సాగుతోందని, నాలుగు గ్రామాల రైతులకు ఈ ప్రాజెక్టు ప్రధాన జీవనాధారమని తెలిపారు. అయితే ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



**చెరువును నింపితేనే సాగుకు ఊరట**

సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అన్నదైవం ప్రాజెక్టు చెరువును నింపితే వేలాది ఎకరాల్లో సాగు కొనసాగడంతో పాటు రైతుల జీవనోపాధి కూడా కాపాడబడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు తీసుకుని నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి**

రైతుల వినతిని శ్రద్ధగా విన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమస్యపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వనమా గాంధీ, రైతు నాయకులు సుగ్గల నరసింహారావు, చల్లా రమేష్, పానుగంటి రాఘవులు, వెంకటేశ్వర్లు, సత్యం, ఉమర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి బ్రిడ్జిపై మహిళ ఆత్మహత్యాయత్నం

**స్థానికులు, వాహనదారుల అప్రమత్తతతో ప్రమాదం తప్పింది**



**బూర్గంపహాడ్ జూలై 21 (జనంసాక్షి)** భద్రాచలం-సారపాక గోదావరి బ్రిడ్జిపై ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, స్థానికులు, వాహనదారుల అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పిన ఘటన మంగళవారం జరిగినది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ములకలపల్లి మండలం పొగళ్లపల్లి గ్రామానికి చెందిన గొల్లమూడి శైలజ గోదావరి వంతెనపై నుంచి నదిలో దూకేందుకు ప్రయత్నించింది. దీనిని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే స్పందించి ఆమెను అడ్డుకుని సురక్షితంగా కాపాడారు. అనంతరం బూర్గంపహాడ్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని శైలజను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో శైలజ తన ఆవేదనను వ్యక్తం చేసింది. తన సొంత ఇంటి స్థలాన్ని మరిది రమేష్ అక్రమంగా ఆక్రమించుకున్నారని, తన భర్తపై పలు కేసులు పెట్టించి కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపింది. ఈ విషయమై న్యాయం కోసం గత ఐదు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించినట్లు కన్నీరు మున్నీరైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలికి కౌన్సిలింగ్ నిర్వహించి, పూర్తి విచారణ చేపట్టి చట్టపరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి ఇల్లూ భద్రంగా.. ప్రతి వార్డూ భద్రతగా




**పెద్దవూర జూలై 21 (జనంసాక్షి)**
పోతునూరులో సర్పంచ్, గ్రామస్తుల సహకారంతో 8 సీసీటీవీ కెమెరాల ప్రారంభంసీసీ కెమెరాలు నిశ్శబ్ద రక్షకులు" – సాగర్ సీఐ శ్రీనివాస్
నేరాల నివారణ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని సాగర్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి పిలుపు మేరకు పోతునూరు గ్రామంలో సర్పంచ్, గ్రామస్తుల భాగస్వామ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీటీవీ కెమెరాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాల ద్వారా దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు మరియు ఇతర ఆకతాయి చర్యలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నేరస్తులను వేగంగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టడానికి ఇవి పోలీసులకు ఎంతో సాయపడతాయన్నారు. నేటి కాలంలో ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో, ప్రతి వార్డులో సీసీటీవీల ఏర్పాటు అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు.
ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజం
ప్రజల సహకారం ఉన్నప్పుడే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సీఐ తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇళ్ల వద్ద నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.
అనంతరం ఎస్ఐ గోపాల్ రావు మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు కేవలం ఆస్తులకే కాక, ప్రజల ప్రాణాలకు కూడా భద్రతనిచ్చే నిశ్శబ్ద కాపలాదారులు అని కొనియాడారు. నేర రహిత సమాజ నిర్మాణానికి గ్రామస్తులందరూ ముందుకు వచ్చి తమ వార్డుల్లో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**
ఈ కార్యక్రమంలో పోతునూరు సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు, ఉప సర్పంచ్ వెంకటయ్య, పంచాయితీ సెక్రటరీ సంతోష్ రెడ్డి, గ్రామ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పోలీస్ అధికారులు ఏఎస్ఐ నర్సింహారావు, విపిఓ కిషన్, మహేష్, వెంకన్న, హనుమ నాయక్, సైదులు, యాదయ్య, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతుల చిరకాల కల సాకారం

**నీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే కుంభం**

నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువలో నీటి విడుదలతో ఈ ప్రాంత రైతుల చిరకాల నిరీక్షణకు తెరపడిందని, కాలువ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, ఇరిగేషన్ ఈఈ, డి ఈ, తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్ కార్యక్రమాన్ని 100% పూర్తిగా చేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రం లో ముందుంచాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ.. పున్నా కైలాష్ నేత**

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రం లో ముందు ఉంచాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు పున్నమి కైలాష్ నేత అన్నారు.. మంగళవారం నాడు మిర్యాలగూడ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కౌన్సిలర్స్, సర్పంచ్లు, బూత్ లెవల్ ఏజెంట్స్ తో సర్ కార్యక్రమం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి నియోజకవర్గం సర్ పర్యవేక్షకులు షబ్బీర్ అలీ , డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ ఐ ఆర్ ప్రక్రియ ను ప్రభుత్వం, పార్టీ సీరియస్ గా తీసుకున్నందున గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన ఏ ఒక్కరి ఓటు పోకుండా కాపాడాల్సిన బాధ్యత మరియు ఓటర్ లిస్ట్ లో పొరపాట్లు లేకుండా చూసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన ఉన్నదని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎ ఐ ఆర్ యొక్క ప్రాధాన్యత ని వివరించి, అందుకు సంబందించిన ఫామ్స్ ని నింపి పంపించాల్సిన బాధ్యత ఉన్నది అన్నారు. ఎఐఆర్ కార్యక్రమం పూర్తి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషా నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్స్, వార్డ్ ఇంచార్జ్ లు, సర్పంచ్ లు మరియు బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.






## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కోదాడ,( జనం సాక్షి):**
కోదాడ పట్టణంలోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటాన మస్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదన రాణి మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026- 2027 విద్యా సంవత్సరం లో బోధించుటకుకళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్, ఇంగ్లీష్, కంప్యూ టర్ సైన్స్, జువాలజీ సబ్జెక్టులు బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు తెలిపారు. ఈ సబ్జెక్టులు బోధించే దుకు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ వంటి అదనపు అర్హతలు, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ఓసి, బీసీ విద్యార్థులకు పీజీలో 55%, ఎస్సీ ఎస్టీలకు 50% మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25 శనివారం సాయంత్రం 4.30 లోగా దరఖాస్తులను కళాశా లలో అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**-ఎస్ఐ హనుమాన్ నాయక్**

**హుజూర్‌నగర్, జులై 21 (జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హుజూర్‌నగర్ ఎస్ఐ హనుమాన్ నాయక్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ప్రయాణించే వారిని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు డ్రైవర్, వెనుక కూర్చునే వారు ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన హెచ్చరించారు. ప్రయాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడ కాపాడేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి



**తుంగతుర్తి జులై 21 (జనం సాక్షి)**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ఓ గేదె మృతి చెందిన ఘటన సోమవారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో చోటు చేసుకుంది . గ్రామానికి చెందిన గుగులోతు ఈరు అనే రైతుకు చెందిన గేదె పొలం సమీపంలో మేత మేస్తుండగా, గానుగబండ ఫీడర్‌కు చెందిన ఎల్‌టీ విద్యుత్ లైన్ కింద పడిపోవడంతో కరెంట్ వైర్ తగిలి తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైంది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై బాధితుడు గుగులోతు ఈరు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గేదె ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. ప్రమాదకరంగా వేలాడుతున్న లేదా కిందపడిన విద్యుత్ తీగలను సకాలంలో మరమ్మతులు చేయకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని పేర్కొన్నారు. మృతిచెందిన గేదె తమ కుటుంబానికి జీవనాధారమని, జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఘటనపై విచారణ జరిపి తగిన నష్టపరిహారం అందించాలని బాధితుడు కోరుతున్నాడు

## హై స్పీడ్ రైలు మార్గాన్ని గత అలైన్మెంట్ ప్రకారమే కొనసాగించాలి -సిపిఐ డిమాండ్

**హుజూర్‌నగర్, జూలై 21, (జనంసాక్షి) :**
హైస్పీడ్ రైల్వే మార్గాన్ని గతంలో ఖరారు చేసిన అలైన్మెంట్ ప్రకారమే సూర్యాపేట, కోదాడ మీదుగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు గేట్‌వే అయిన కోదాడ, సూర్యాపేటకు హైస్పీడ్ రైలు ఎంతో అవసరమన్నారు. అలైన్మెంట్ మారిస్తే అన్యాయం జరుగుతుందని, మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో కృషి చేయాలని కోరారు. అలైన్మెంట్ మార్చితే అన్ని వర్గాలతో కలిసి ఐక్య ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, కౌన్సిలర్ చెన్నగాని సైదులు, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నమాత్‌పల్లికి ఆర్టీసీ బస్సు ప్రారంభం

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జూలై 21 (జనంసాక్షి)**
భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. భువనగిరి నుంచి టేకులసోమారం మీదుగా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బస్సు సర్వీసు మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రారంభోత్సవం అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యేకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భువనగిరి నుంచి టేకులసోమారం వరకు బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులతో మమేకమయ్యారు.నూతన బస్సు సర్వీసు అందుబాటులోకి రావడంతో మార్గమధ్యం లోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సురేష్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడాలి

## క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జూలై 21 (జనంసాక్షి):**
దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు పార్టీ కార్యకర్తలందరి బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియలో ఒక్క అర్హులైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి గ్రామం ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అర్హులైన వ్యక్తి ఓటు జాబితాలో పేరు లేకపోతే ఎన్నికల్లో ఓటు వేయలేకపోవడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. అందువల్ల ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బీఎల్ఏ, కార్యకర్త తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన చోట కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలు జరిగేలా ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు, గిరిజనులు, దూర ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ప్రతి ఓటును కాపాడుకోవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఒక్క అర్హులైన ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# గ్రామీణ వృత్తి కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్

## ఆగస్టు 17న జరిగే “చలో కలెక్టరేట్” కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి




**రామన్నపేట, జూలై 21 (జనంసాక్షి):**
గ్రామీణ వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆగస్టు 17న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలు జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో జరిగిన ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశంలో హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వృత్తి కళాకారులు అనేక ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కళాకారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కళాకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆగస్టు 17న నిర్వహించనున్న “చలో కలెక్టరేట్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వృత్తి కళాకారులు, ప్రజా కళాకారులు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నూతన అధ్యక్షుడిగా బర్రె మధును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గంటెపాక శ్రీకృష్ణ,నకిరేకంటి సురేష్, మజ్జురి సాయి, మేడి పృధ్వి, మేడి వెంకన్న, కనుకుంట్ల ఉపేందర్, కొండగడప చరణ్, బూడిద ఆదిత్య, తుర్కపల్లి లోకేష్, జిట్ట రాజేష్ కమిటీ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్వీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు మీద నుంచి పడి మరణించిన కాసరబాద్ గ్రామానికి చెందిన పోలగాని శ్రీనివాస్ గౌడ్ భార్య వసంతకు 10 వేల రూపాయలు, కేటీఅన్నారం గ్రామానికి చెందిన ఉయ్యాల జానయ్య గౌడ్ భార్య నాగలక్ష్మికి 10 వేల రూపాయలను ఆర్వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్ మంగళ వారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, గౌడ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ ,పబ్బతి వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు తండా అంజయ్య గౌడ్,అల్లాడు సత్యనారాయణ గౌడ్,జలగం పురుషోత్తం గౌడ్,జిల్లా కార్యదర్శి బట్టిపల్లి సాయికుమార్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు లింగాల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి సురభి శ్రీధర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి మండవ సైదులు గౌడ్,ఉయ్యాల కృష్ణ గౌడ్, పోలగాని వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు తప్పని తిప్పలు

## సమయం వృధా చదువుకు ఆటంకం

**వలిగొండ, జూలై 21(జనం సాక్షి )**
మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో పాఠశాలకు , కళాశాలకు సరైన సమయంలో వెళ్లడం లేదని సమయం వృధా కావడంతో పాటు చదువుకో ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన బస్సులో కూడా ఎక్కడానికి చోటు లేక ఎన్నో అవస్థలు గురవుతున్నామని ఈ విషయం పైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి



**సూర్యాపేట(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని అన్నారు.విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడుతుందని, వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వ్యవసాయానికి అవసర మైన ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలను పెంచడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఆగస్టు 10న జరిగే దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత,మేదర మెట్ల వెంకటేశ్వ రరావు, శీలం శ్రీను, పల్లె వెంకట్ రెడ్డి, పోసనబోయిన హుస్సేన్, వట్టపు సైదులు, దండ వెంకటరెడ్డి, షేక్ సైదా, మిట్టగడుపుల ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, దేవరకొండ యాదగిరి, కడెం కుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, గుడిపూరి వెంకటేశ్వర్లు, చెరుకు సత్యం,లింగారెడ్డి, నెమ్మాది లాజర్, దండ శ్రీనివాస్ రెడ్డి, శివ కృష్ణ, వజ్జా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు మహర్దశ అన్న ఎమ్మెల్యే హామీ

# ఏడాది గడిచినా మాటలకే పరిమితమా?




## ఏడాది గడిచినా నెరవేరని ఎమ్మెల్యే మాటలు

- సగంలోనే నిలిచిన పనులు... పెరిగిన కోతులు, కుక్కల బెడద... బాలికల భద్రతపై ప్రశ్నలు
- "హామీలు ప్రచారానికేనా... అమలుకు కాదా?" అని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు



**మర్రిగూడ, జూలై 21 (జనం సాక్షి) :**
"మోడల్ స్కూల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దుతాను... సొంత నిధులతో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాను..." అంటూ మునుగోడు ఎమ్మెల్యే గత ఏడాది ఇచ్చిన హామీలు ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అభివృద్ధి పేరుతో ప్రారంభించిన పనులు సగంలోనే నిలిచిపోవడం వల్ల సమస్యలు తగ్గాల్సింది పోయి మరింత పెరిగాయని విమర్శలు వినిపిస్తున్నాయి. 2025 సెప్టెంబర్ 8న ఎమ్మెల్యే స్వయంగా మర్రిగూడ మోడల్ స్కూల్, హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వంటశాల, డైనింగ్ హాల్, క్రీడా మైదానం, తాగునీటి సౌకర్యం, గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, బాలికల హాస్టల్‌కు బాత్రూమ్‌లు, కోతుల నివారణకు ఫెన్సింగ్, ఇతర మౌలిక వసతులు కల్పిస్తాన ని హామీ ఇచ్చారు. ఆ హామీలతో విద్యార్థుల్లో ఆశలు చిగురించినా, ఏడాది పూర్తవుతున్నా వాటిలో చాలా వరకు అమలు కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అభివృద్ధి పేరిట కొత్త కష్టాలు!

క్రీడా మైదానం కోసం స్కూల్ పక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని చదును చేయడంతో కాంపౌండ్ వాల్ ఎత్తు తగ్గిపోయింది. దీంతో కోతులు, వీధికుక్కలు నేరుగా పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. బాలికల హాస్టల్‌కు సరైన రక్షణ లేకపోవడం, ప్రహరీ లేకపోవడం తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

### మాటలు ఘనం... పనులు శూన్యం?

ఎమ్మెల్యే హామీ ఇచ్చిన వంటశాల, డైనింగ్ హాల్, బాత్రూమ్‌లు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, ఇతర అభివృద్ధి పనులు ఇప్పటికీ పూర్తి కాలేద ని ఆరోపణలు ఉన్నాయి. పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడంతో ప్రభుత్వ నిధులు, ప్రజల ఆశలు రెండూ వృథా అవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### విద్యార్థుల భద్రత కంటే రాజకీయ ప్రచారమే ముఖ్యమా?

బాలికల హాస్టల్ భద్రత వంటి అత్యంత కీలక అంశం కూడా ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యల్లో కూడా స్పందన లేకపోవడం ప్రజాప్రతినిధుల బాధ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి

మర్రిగూడ మోడల్ స్కూల్‌లో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి, బాలికల హాస్టల్‌కు ప్రహరీ, బాత్రూమ్‌లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వసతులు, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హామీలు సభలకే పరిమితం కాకుండా, పాఠశాల ఆవరణలో కూడా కనిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# ఓటరు జాబితా సవరణ ముగింపు దశకు చేరుకుంది

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారాలు అందజేయాలి
- 82 శాతం డిజిటలైజేషన్ పూర్తి
- గడువు సమీపిస్తుండటంతో ఓటర్ల ఆందోళన
- ఆగస్టు 3వ తేదీ వరకు గడువు పొడిగింపు

**నల్లగొండ, జూలై 21:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని, అనర్హుల ఓట్లను జాబితా నుంచి తొలగించాలనే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. ఓటర్లకు ఫారాలు పంపిణీ, తిరిగి వాటిని సేకరించడం, డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ పూర్తి కావొస్తున్నది. జిల్లా అధికార యంత్రాంగం సర్ ప్రక్రియలో నిమగ్నమైంది. సర్ ప్రక్రియలో పాల్గొనని ఓటర్లు తక్షణమే తమ ఫారాలను బీఎల్వోలకు అందజేయాలి.

### 82 శాతం డిజిటలైజేషన్ పూర్తి

జిల్లాలో ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం 12 వరకు 82 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మొత్తం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని 1205 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 10,08,252 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 7,92,385 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేశారు. ఇంకా 1,84,149 మందికి సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉంది.



### సమీపిస్తున్న గడువు

సర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేయాలని, ఈనెల 31న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తామని తొలుత నిర్ణయించినప్పటికీ ఇంకా చాలా వరకు డిజిటలైజేషన్ పూర్తి కాకపోవడంతో ఆగస్టు 3వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఆగస్టు 10న ఓటరు ముసాయిదా జాబితా, సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, వచ్చిన అభ్యంత రాలను అక్టోబర్ 10 లోగా పరిష్కరించి ఓటరు లిస్టు తుది జాబితాను అక్టోబర్ 12న ప్రకటించనున్నారు. గడువు మరో 13 రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఈలోగా బీఎల్వోలకు దరఖాస్తులు సమర్పిస్తేనే ఓటుకు భద్రత ఉంటుం ది. ప్రక్రియ ముగిసిన అనంతరం ఓటరు జాబితా ప్రకటిస్తా రు. ఫారాలు అందజేయని వారి ఓట్లు ఈ జాబితాలో వచ్చే అవకాశం లేదు. ఇప్పటికీ ఫారాలు సమర్పించని ఓటర్లు తక్షణమే ఫారాలు అందజేయాలని అధికారులు కోరుతున్నారు.

### అయోమయంలో ఓటర్లు

ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్వోలకు ఇచ్చే గడువు సమీపిస్తుండటంతో చాలా మంది ఓటర్లు అయోమయంలో ఉన్నారు. ఓటరు జాబితా ఫారాలు నింపి ఇచ్చిన వారు ఊపిరి పీల్చుకుంటుండగా ఇంత వరకూ ఫారాలు నింపని వారు ఆందోళనలో ఉన్నారు. మరి కొంతమంది తెలిసిన వారితో పూర్తి వివరాలు నింపి ఇద్దామనుకున్నా ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

## గుట్టలో వరుణ యాగం

**యాదగిరిగుట్ట, జూలై 21:** రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురవాలని యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న 'వర్ష పాశుపత వరుణ యాగం' శాస్త్రోక్తంగా సాగింది. రెండో రోజైన మంగళవారం యజుర్వేద, రుగ్వేద పండితులతో వేద మంత్ర పఠనం, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ యాగం సాగింది. వాస్తు మండపారాధన, నవగ్రహ మండపారాధన, లింగతోభద్ర మండపారాధన, యోగి మండపారాధన, క్షేత్ర పాలక మండపారాధన కార్యక్రమాలు అత్యంత వైభవంగా కొనసాగాయి. కలశ స్థాపన చేపట్టిన అనంతరం రుష్య శృంగ విగ్రహస్థాపన చేపట్టి జపాలు, పారాయణా లు గావించిన అనంతరం అగ్నిప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. పూర్వాంగ విధులు శైవ సంప్రదాయ రీతిలో కొనసాగించారు. సాయంత్రం అభిషేకాలు చేపట్టి హావనములు గావించి అగ్నిని ప్రజ్వలింపజేశారు.